ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయవార్తలు

తేదీ.20.11.24 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మహారాష్ట్ర శాసన సభకీ, ఝూర్ఖండ్ శాసన సభ ఎన్నికల్లో రెండో విడతకి పోలింగ్ ఈరోజు జరుగుతోంది.
2. అందరికీ మరింత పరిశుభ్రమైన సుస్థిరమైన భవిష్యత్తు అందించేందుకు ప్రయత్నాలను వేగవంతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బ్రెజిల్ లో జరుగుతున్న G 20 సదస్సులో పిలుపునిచ్చారు. సదస్సు అనంతరం మోది గయాన పర్యటన కోసం బయలుదేరి వెళ్ళారు.
3. భారత అంతర్జాతీయ చలనచిత్రం 55వ సంచిక ఈరోజు గోవాలో ప్రారంభమవుతుంది
4. మహిళల ఏషియన్ హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ పోటీల్లో భారత చైనా జట్ల మధ్య బీహార్ లోని రాజగిర్ స్టేడియంలో ఈరోజు ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.

-------------------------------

**EVE-JHARKHAND-POLL ARRANGEMENT**: జార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో రెండో విడత పోలింగ్ కు ఈరోజు విస్తృతమైన భద్రత ఏర్పాట్లు చేశారు. రెండో విడతలో 38 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుండగా, నక్సలైట్ ప్రాబల్యం ఉన్న 31 కేంద్రాల్లో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగిస్తారని ఎన్నికల అధికారులు తెలియజేశారు. 55 మంది మహిళలతో సహా 528 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కోటి 23 లక్షల మందికి పైగా ఓటర్లు ఈ అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని తెలుస్తారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల ప్రధాన

అధికారి కె రవికుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికలు స్వేచ్ఛగా సజావుగా జరిపేందుకు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. కేంద్ర అనుబంధ సైనిక దళాలకు చెందిన జవాన్లను ప్రతి కేంద్రం వద్ద మొహరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా దళాలు ఫ్లాగ్ మార్చి నిర్వహించాయి. అంతర్ జిల్లా సరిహద్దులను మూసివేసి బీహార్ పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో చొరబాటు దారులను సంఘ వ్యతిరేక శక్తులను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు హెలికాప్టర్లను వినియోగిస్తున్నారు. ఈ దశలో ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ స్పీకర్ రబీంద్రనాథ్ మహతో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బాబూలాల్ మారండి ప్రతిపక్ష నాయకుడు అమర్నాథ్ కుమార్ అఖిల ఝార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులు సుదేశ్ కుమార్ మహతో మొదలైన ప్రముఖులు పోటీలో ఉన్నారు. మహారాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కూడా ఈరోజు పోలింగ్ జరుగుతోంది. 288 నియోజకవర్గాల్లో ఒకే విడతలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. మొత్తం 4,136 మంది అభ్యార్థులు పోటీలో ఉండగా, వారిలో 2,086 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. రాష్ట్రంలో లక్షా నాలుగు వందల 27 పోలింగ్ కేంద్రాల్లో అయిదు లక్షల మంది పోలింగ్ సిబ్బంది పని చేస్తున్నారని Maharashtra ఎన్నికల ప్రధానాధికారి S. Chokalingam చెప్పారు. మహారాష్ట్ర లోని నాందేడ్ లోక్ సభ స్థానానికి, Punjab, Uttar Pradesh, Kerala Uttarakhandలో 15 Assembly స్థానాలకు ఉప ఎన్నికలు కూడా ఈరోజే జరుగుతున్నాయి, అన్ని రాష్ట్రాలకు ఓట్ల లెక్కింపు శనివారం నాడు చేపడతారు.

**NSD**

---------------------------

**VINOD TAWDE FIR**: భారతీయ జనతా పార్టీ నాయకుడు వినోద్ తావడే పై ఓటుకి నగదు ఆరోపణలపై నిన్న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు బహుజన వికాస్ అగాడి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా ఎన్నికల కమిషన్ చర్య తీసుకుంది పల్గర్ లోని ఒక హోటల్ నుంచి

పోలీసులు 9 లక్షల 93 వేల రూపాయల నగదు కొన్ని పత్రాలు స్వాధీనం చేసుకున్నారు అయితే వినోద్ తావడే ఈ ఆరోపణలను తిరస్కరించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలో సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది.

**NSD**

---------------------

**MORN. PM G20 ADDRESS**: అందరికీ మరింత పరిశుభ్రమైన సుస్థిరమైన భవిష్యత్తు అందించేందుకు ప్రయత్నాలను వేగవంతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. వారణాసి సూత్రాలు లైఫ్ మొదలైన వాటిని అంతర్జాతీయ సౌరకుటమి, ఒక ప్రపంచం, ఒక సూర్యుడు ఒక గ్రిడ్ విద్యుత్ పథకాన్ని భౌగోళిక బయో ఇంధన కూటమి మొదలైన వాటిని మరింత చురుకుగా అమల్లోకి తేవాలని ప్రధానమంత్రి నిన్న జి 20 సదస్సులో మాట్లాడుతూ పిలుపునిచ్చారు. బ్రెజిల్ లోని రియో డీ జనేరో నగరంలో నిన్న సుస్థిర అభివృద్ధి ఇంధన పరివర్తనం పై ప్రధానమంత్రి మాట్లాడిన విషయాలను విదేశీ వ్యవహారాల ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలియజేశారు. న్యూఢిల్లీలో జి20 సదస్సు జరిగిన సమయంలో కూటమి పునర్వినియోగ ఇంధన సామర్థ్యాన్ని మూడు రెట్లు చేసి ఇంధన సామర్థ్యం రెట్టింపు చేస్తామని 2030 నాటికి లక్ష్యం నిర్దేశించుకోవాలని అంగీకరించాలని ఈ సుస్థిర అభివృద్ధి ప్రాధాన్యతను బ్రెజిల్ ముందుకు తీసుకుపోవడం హర్షనీయమని అన్నారు. భారత్ సుస్థిర అభివృద్ధి కోసం చేస్తున్న అనేక ప్రయత్నాల గురించి ఈ సందర్భంగా వివరిస్తూ ఆయన ప్యారిస్ ఒప్పందంలో లక్ష్యాలను చేరుకున్న మొదటి జి 20 దేశం భారత్ అని చెప్పారు 500 గిగావాట్ల పునర్వినియోగ ఇంధనాన్ని 2030 నాటికి ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం కాగా అందులో 200 గిగా వాట్లను ఇప్పటికే ఉత్పత్తి చేస్తామని ప్రధానమంత్రి చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు ముఖ్యంగా చిన్న ద్వీప దేశాలు అభివృద్ధి అవసరాలను ప్రపంచం గుర్తించాలని భౌగోళిక అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని

ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. 19వ జీ 20 శిఖర సదస్సు నిన్న రాత్రి ముగిసింది. బ్రెజిల్ అధ్యక్షుడు లులా డ సిల్వా జి 20 అధ్యక్ష బాధ్యతలను సౌత్ ఆఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామ్ ఫోసాకి అప్పగించారు. ముగింపు ఉపన్యాసంలో బ్రెజిల్ అధ్యక్షుడు తమ అధ్యక్ష బాధ్యతలో జి 20 లో తీసుకున్న చర్యల గురించి వివరించారు.

**NSD**

------------------------

**MORN. PM GUYANA VISIT**: రియో డి జనేరోలో సదస్సుకి హాజరైన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గయానలో మూడు రోజులపాటు పర్యటించేందుకు బయలుదేరి వెళ్లారు. 1968 తర్వాత భారత ప్రధాన మంత్రి గయానా సందర్శించడం ఇదే మొదటిసారి. గయానా అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ తో జార్జ్ టౌన్ లో ప్రధానమంత్రి చర్చలు జరుపుతారు. గయానా పార్లమెంట్ ను ఉద్దేశించి ఆయన ప్రసంగించి భారతీయ సంతతికి చెందిన వారిని కూడా కలుసుకుంటారు.

**NSD**

---------------------------

**IFFI**: భారత అంతర్జాతీయ చలనచిత్రం 55వ సంచిక ఈరోజు గోవాలో ప్రారంభమవుతుంది ఈ చలనచిత్ర ఉత్సవం ఈనెల 28వ తేదీ వరకు కొనసాగుతుంది గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ చలనచిత్రోత్సవ వేదిక అయినా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు ఈ ఏడాది చలనచిత్రోత్సవానికి అనే కొత్త అంశాలను చేర్చమని యువ దర్శకులు నిర్మాతలకు ఈ ఉత్సవాన్ని అంకితం చేస్తున్నామని చెప్పారు క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో అనే వేదిక పైన వందమంది ప్రతిభావంతులైన యువజనులు తమ

కళను ప్రదర్శిస్తారని ఆయన చెప్పారు ఈ ఏడాది చలనచిత్ర ఉత్సవంలో వంద దేశాలకు చెందిన 400కు పైగా చిత్రాలను ప్రదర్శించనున్నారు.

**NSD**

---------------------------

**MORN. SANYUKT VIMOCHAN 2024**: విపత్తులను ఎదుర్కొనే ఎందుకు మనదేశంలో కల సన్నద్ధత ను ప్రదర్శించే సంయుక్త విమోచన 2024 ప్రదర్శన అహమ్మదాబాద్ లోనూ పోర్ బందర్ లోను నిన్న ముగిసింది. భారత సైన్యం నిర్వహించే ఈ విన్యాసాలు బహుళపక్ష వార్షిక మానవతా సహాయం విపత్తు నిర్వహణ కసరత్తుగా చేపడతారు. సైనిక సిబ్బంది ప్రధాన అధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత సైన్యం నౌకాదళం వైమానిక దళ సమిష్టిగా పూర్వీ ప్రహార్ అనే విన్యాసాన్ని అరుణాచల్ ప్రదేశ్ నిర్వహించాయి. ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరిగిన ఈ విన్యాసాలు యుద్ధ సామర్ధ్యంతో పాటు త్రివిధ దళాల మధ్య తూర్పు రణస్థలంలో ఉన్న సమన్వయాన్ని సన్నద్ధత ను కూడా ప్రధానంగా ప్రదర్శించారు.

**NSD**

----------------------

**VAISHNAW GSV**: గతి శక్తి విశ్వవిద్యాలయం మన దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా ఆవిర్భవిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికత కి అనుగుణంగా ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు అయిందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణప్ చెప్పారు గతి శక్తి విశ్వవిద్యాలయం తొలి కోర్టు సమావేశంలో నిన్న న్యూఢిల్లీలో మాట్లాడుతూ వైష్ణవ్ రైల్వేలు విమానయాను హైవేలు నౌకాయానం రక్షణ మొదలైన రంగాల్లో రవాణా లాజిస్టిక్స్ కు సంబంధించిన కోర్సుల ద్వారా పరిశ్రమలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని

చెప్పారు భారత రైల్వే మేనేజ్మెంట్ సర్వీస్ లో కొత్తగా చేరిన అధికారులు గతి శక్తి విశ్వవిద్యాలయంలో ప్రొబేషన్ ప్రొఫెషనల్ శిక్షణ ఎదుర్కొంటారని ఈ శిక్షణలో భాగంగా కేంద్ర శిక్షణ సంస్థలు పరిశ్రమలకు సంబంధించి ప్రాక్టికల్ అనుభవాలను పంచుకుంటారని ఆయన చెప్పారు. బ్రిడ్జి, టన్నెల్ ఇంజనీరింగ్, ఏవియేషన్ ఆపరేషన్స్, మేరీటైం ఇన్ ఫ్రాస్ట్రక్చర్ హైవే ఇంజనీరింగ్ మొదలైన అంశాల్లో ఈ విశ్వవిద్యాలయంలో కోర్సులు నిర్వహిస్తారు.

**NSD**

-----------------------

**REV:DAY DELHI AIR POLLUTION**: దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పడ్డ తీవ్రమైన వాయు కాలుష్యం సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కృత్రిమ వర్షం కోసం క్లౌడ్ సీడింగ్ జరిపేందుకు అనుమతించాలని ఢిల్లీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ కేంద్ర పర్యావరణ మంత్రి ఉపేందర్ యాదవ్ కి ఒక లేఖ రాస్తూ వాయు కాలుష్యం పై అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. న్యూ ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ మంత్రి ఈ విషయంలో నిపుణులను సంప్రదించామని ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతంలో కాలుష్య మేఘాలను చెదరగొట్టి వాయు నాణ్యత పెంచేందుకు కృత్రిమ వర్షం కురిపించవలసిన సమయం వచ్చిందని చెప్పారు .ఇది ఇలా ఉండగా ఢిల్లీలో వాయు నాణ్యత మరింతగా క్షీణిస్తుండడంతో అనేక ప్రాంతాల్లో వాయు నాణ్యత సూచి సివియర్ ప్లస్ స్థాయికి చేరుకునీ 476 గా నమోదయింది.

**NSD**

---------------------

**BIHAR HOCKEY**: బీహార్ లోని రాజగిర్ స్టేడియంలో జరుగుతున్న మహిళల ఏషియన్ హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ పోటీల్లో భారత జట్టు ఫైనల్ కీ చేరుకుంది. నిన్న సాయంత్రం జరిగిన

సెమీఫైనల్ లో భారత్, జపాన్ ను 2-0 గోల్స్ తేడాతో ఓడించింది. గ్రూప్ దశలో అన్ని మ్యాచ్లోనూ గెలుపొందిన భారతదేశం ఫేవరెట్ గా సెమీఫైనల్ లో ప్రవేశించింది. అంతకుముందు చైనా మలేషియాను మూడు ఒకటి గోల్స్ తేడాతో ఓడించి ఫైనల్ కీ చేరుకుంది. ఈరోజు మలేషియా, జపాన్తో కాంస్య పతకం కోసం మధ్యాహ్నం రెండు గంటల 15 నిమిషాలకు తలపడుతుంది. భారత్, చైనా దేశాల మధ్య ఫైనల్ మ్యాచ్ సాయంత్రం నాలుగు గంటల 45 నిమిషాలకు జరుగుతుంది.

**NSD**

-----------------------